విశ్వసముద్రకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి

సీపీఐ నాయకులు శ్రీరామ్మూర్తి, నారాయణ స్వామి డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : సహజ వనరులు వాడుకునేందుకు కూడా డబ్బులు కట్టాలని ఆ బాధ్యత విశ్వ సముద్ర కంపెనీకి అప్పగించటం వలన ఆ భారం సామాన్యుల మీద పడుతుందని, ఆ కంపెనీకి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. నారాయణ స్వామి లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సహజ వనరులు అయిన మట్టి, కంకర లు సామాన్యులు అవసరం మేరకు తక్కువ ఖర్చుతో వినియో గించుకునే వారని, ఇప్పుడు ప్రైవేట్ కంపెనీ అనుమతులు ఉండాలని, దానికోసం నెలకు రూ.13 కోట్లకు విస్వసముద్ర కంపెనీ కీ అప్పగించటంతో వారికి తోచిన విధంగా రేట్లు పెంచటం వలన సామాన్యులు తట్టెడు మట్టి కొనాలన్నా వారి అనుమతి తో డబ్బులు చెల్లించి కొనాల్సి రావటం దారుణం అన్నారు. జిల్లా లో గ్రానైట్ బ్లాక్ లు అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో వెళుతున్నాయని వాటిని కట్టడి చేయడానికి అని అధికారం ప్రైవేట్ చేతికి అందిస్తే అది ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని కంపెనీ లాభం కోసం అవినీతికి పాల్పడదనే గ్యారెంటీ ఉందా అన్నారు. కంకర, మట్టికి క్యూబిక్ మీటర్ కి రూ.106లు చెల్లించాలని, అలాగే చిప్స్, రాయ బుగ్గి కి కూడా అనుమతులు కోసం రుసుం పెంచడం వలన సామాన్యుల మీద మరింత భారం పడుతుందన్నారు. అక్రమ మార్గం లో తరలిస్తున్న వాటిని అరికట్టాలంటే మైనింగ్ శాఖ ను మరింత పటిష్టం చెయ్యాలే తప్ప సహజ వనరులు ప్రైవేట్ కంపెనీ కీ అప్పగించటం వలన మరింత నష్టం జరుగుతుంది తప్ప లాభం ఉండదన్నారు. వెంటనే ఈ అనుమతులు రద్దు చేసి పాత విధానాన్ని కొనసా గించాలని లేని పక్షం లో సీపీఐ ఉమ్మడి పోరాటాలు చేస్తుం దన్నారు. సామాన్యులకు నష్టం చేసే ఇలాంటి ఆలోచనలు ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూ సీ జిల్లా గౌరవ సలహా దారు చిక్కాల గోవిందరావు, సీపీఐ కంచిలి మండల కార్యదర్శి జాజిమొగ్గల తరణి, సీపీఐ సభ్యులు ఎస్.జులాయి తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూముల ఆక్రమణకు పాల్పడిన వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

జిల్లా కలెక్టరు, ఎస్పీకి బాధిత దళిత మహిళ ఫిర్యాదు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : దళితుల డి పట్టా భూముల్లో ఉన్న మామిడి, జీడి, కొబ్బరి, పనస చెట్లు దౌర్జన్యంగా నరికేసి, అక్రమ నిర్మాణాలకు పూనుకున్న వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బాధిత దళిత మహిళ దోప సులోచన జిల్లా కలక్టరు, ఎస్పీలను కోరింది. సోమవారం ఎస్పీ కార్యాలయంలో, జిల్లా పరిషత్ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆమె పిర్యాదు చేసింది. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఇచ్ఛాపురం మండలంలో ఈదుపురం రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 339/2పి లో 0.30 భూమిని బాధితురాలు తండ్రి బందారి జేమ్స్ ఏ పావయ్యకు 1986లో ఎల్.సి.సి/263/267/266/75 పేరిట "డి పట్టాను అందించారు. తన తండ్రి, తల్లి, అక్క మరణించడం వలన పావయ్య చిన్న కుమార్తె అయిన దోప సులోచనకు వారసత్వంగా సంక్రమించింది. ఆ భూమిలో మామిడి, జీడి, కొబ్బరి, పనస వంటి చెట్లు పెంచుకుంటూ ఆమె జీవనోపాధి పొందుతుంది. భూమి చుట్టూ ఉన్న జింక్ పైపులతో ఉన్న కంచెను తొలగించి, చెట్లును అక్రమంగా నరికి వేసి, అక్రమ నిర్మాణాలకు నీలగిరి రామకృష్ణ, బచ్చు చెల్లయ్య, అంబటి శ్యామ సుందర రెడ్డి, తరుణ్ బెహరా, బోర హేమా రెడ్డి, బచ్చు అప్పారావు తదితరులు ధౌర్జన్యంగా చేపడుతున్నారు. దళితుల భూముల్లో ఉన్న చెట్లున అక్రమంగా నరికేసి, అక్రమ నిర్మాణాలు చేపడుతన్న దౌర్జన్యకారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించి, డి పట్టా భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా తక్షణ చర్యలు చేపట్టి, ప్రాణ రక్షణ కల్పించాలని బాధితులు కోరారు. అనంతరం భాధితులతోపాటు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి, సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు ఇచ్ఛాపురం తహశీల్దారును, ఇచ్ఛాపురం రూరల్ ఎస్ఐ ను కలిసి ఈ సంఘటపై తక్షణమే స్పందించి దళితుల భూములు ఆక్రమించుటకు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఆశామీలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

పాతపట్నం వాసి చిరంజీవి శ్రేయా మిశ్రాకు 'నాట్యసిరి' అవార్డు

విశాలాంధ్ర - పాతపట్నం : మండల కేంద్రం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన శ్రేయమిశ్రాకు 'నాట్యసిరి ' అవార్డు అందుకున్నారు. ఆదివారం రాత్రి విజయనాడు లో తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రం లో నాట్యోత్సవం" పేరిట నిర్వహించిన నృత్య ప్రదర్శనలో సుమారు 700 మంది భరతనాట్యం, కూచిపూడి, జానపదం విభాగాలకు చెందిన కళాకారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత చిరంజీవి శ్రేయా మిశ్రా పాల్గోన్నారు. ఆమె ప్రదర్శించిన నృత్యానికి 'నాట్య సిరి' అవార్డు ను అందజేసారు. అనంతరం దుశ్శాలువాతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఘంటశాల ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ కె.గోవింద రాజన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ డా. పి.పి.కే.రామా చార్యులు, ఎన్టీఆర్ జిల్లా రెవెన్యు అధికారి కే.మోహన్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం ఓయస్డి. డా.కే.ఎస్.రావు, ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ చీఫ్ విప్ డా.ఎం.ప్రభాకర్, వాస్తు విశ్వ గోటూరి రాము, గోళ్ళ నారాయణ రావు, పోలవరపు కోటేశ్వ రావు, నాట్య గురువు అర్చన ఉష్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం మరువాడ పంచా యతీ, చినమరువాడ గ్రామానికి చెందిన బైపల్లి కూర్మారావు మృతి చెందటంతో, ఆయన భార్య లక్ష్మి కి వైయస్సార్ పథకం తక్షణ ఆర్థిక సహాయం పది వేల రూపాయలను, వైయస్సార్ పార్టీ ఇన్చార్జి గంట ఈశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మధు, వాలంటీర్లు ఉన్నారు.

రాష్ట్రంలో పెట్రేగి పోతున్న సర్కారు దౌర్జన్యాలు

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో దౌర్జన్యాలు, అధికార సర్కార్ దుర్మార్గాలకు భరించ లేని బడుగు బలహీన వర్గాలు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానకంటూ ప్రజలకు కలత మిగిల్చిన సర్కారుకు ప్రజా తిరుగుబాటుతో ఓడించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ మండలం గోకర్ణపల్లి గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాలన విధానాన్ని ప్రజల ముందు ఉంచారు. అధిక ధరలు ఆకాశానికి అంటుతున్నాయి, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా చేస్తున్నారంటూ ప్రజలకు అర్థమయ్యే రీతులు గడపగడపకు వెళ్లి క్షుణ్ణంగా తెలియజేశారు. గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పురవీధుల్లో కదం తొక్కుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై దుయ్యబడుతూ హోరెత్తిన నినాదాలు చేశారు. గ్రామంలోమాజీ విప్ కూన రవికుమార్ కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. వాడవాడల్లో కూనకు విజయతిలకం దిద్ది, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సిపాన శ్రీ రంగనాయకులు, జిల్లా తెలుగు యువతప్రధాన కార్యదర్శిబలగ శంకర భాస్కర్,మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండల 4 ఎంపీటీసీ ప్రతినిధి బాడన శేషగిరి నాయుడు, మండల పార్టీ కార్యదర్శి వందాన మురళి, మాజీ సర్పంచ్ సిపాన అనిత, పైడి వేణు, సిపాన చక్రధర నాయుడు వందలాది కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మణికంఠ హత్యపై సీబీఐతో సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి

వైసీపీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : పొందూరు మండలం వీఆర్గూడేం లో అక్రమంగా నిర్వహిస్తున్న సర్వే నెం. 137 కొండ పోరంబోకు, దిగువన ఉన్న టీడీపీ నాయకులకు చెందిన స్టోన్ క్రషర్స్లో శ్రీకాకుళం టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కూన రవికుమార్ కు చెందిన స్టోన్ క్రషర్లో వావిలపల్లి పేట గ్రామానికి చెందిన విద్యార్థి మణికంఠను హత్య చేసి దానిని యాక్సిడెంట్గా చిత్రీకరించిన యాజమాన్య దారులైన కూన రవికుమార్ను తక్షణం చర్యలు తీసుకోవాలని వైసీపీ యువజన నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నరేళ్లుగా రాత్రిపూట టీడీపీకి నాయకులు అక్రమ మైనింగ్ కు తెరలేపారని అన్నారు. అక్రమంగా గ్రావెల్ తేవ్వేస్తున్న వీరిపై ప్రశ్నించిన వారిపై భౌతికదారులకు దిగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజు క్రితం జరిగిన మణికంఠ హత్యలో భాగంగా, అక్రమ మైనింగ్పై ప్రశ్నించిన మణికంఠను హత్య చేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరించడం జరిగిందని చిరంజీవి నాగ్ తెలిపారు. డిగ్రీ చదువుతున్న మణికంఠ ఉపాధి కోసం రాత్రి పూట క్వారీలో జాయిన్ అయ్యాడు. కొన్ని రోజుల తరువాత ఈ అక్రమంగా మైనింగ్ జరుగుతుందన్న విషయాన్ని గుర్తించిన మణికంఠ యాజమాన్యాన్ని ప్రశ్నించాడని, దీంతో వారు సమాచారం బయటకు పొక్కకుండా రాత్రికి పనికి పిలిపించి హత్యచేసి దాన్ని యాక్సిడెంట్ గా చిత్రీకరించారని నాగు తెలిపారు. సదరు లారీ డ్రైవర్ను పోలీసులు తమదైన శైలిలో విచారణ జరపగా ఇది యాక్సిడెంట్ కాదని డ్రైవర్ తెలియ జేశాడని అన్నారు. అక్రమంగా మైనింగ్ సర్వే నెం.137 కొండపోరంబోకులో ఉన్న కొండ దిగువన ఉన్న వెంకటదుర్గ, శ్రీనివాస, గణేష్ గాయత్రి క్రషర్లు నడుపు కుంటూ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్లు నడుతున్నారని అన్నారు. మైనింగ్ అధికారులను వివరణ కోరగా.. 1100 క్యూబిక్ మీటర్లు తవ్వారని టీడీపీ నాయకులను వెనకేసుకొస్తున్న అధికారులను ఏమనాలో తెలియడం లేదని అన్నారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలు చేస్తున్న కూన రవికుమార్ రాజకీయాలు చేయడం మను కోవాలని చిరంజీవి నాగ్ హితవు పలికారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థి మృతికి కారణమైన అక్రమ మైనింగ్ చేస్తున్న టీడీపీకి చెందిన పార్టనర్లపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టాలని నాగ్ కోరారు. ఈ విషయాన్ని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దృష్టికి తీసుకువెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల వైసీపీ అధ్యక్షులు పి. రమేష్, పొందూరు మండల మార్కెటింగ్ చైర్మన్ బాడాన సునీల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మెంటాడ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా రాయాలని విద్యార్థులకు జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక సూచించారు. సోమవారం నుంచి జరుగు తున్న 10వ తరగతి పరీక్షలు నేపథ్యంలో నరగంలో ఇలిసిపురం అర్సీఎం లయోలా, హడ్కోకోలని మున్సిపల్ హై స్కూల్ బలగ పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక సందర్శించి పరీక్షలు నిర్వహణపై చీఫ్ సూపరిండెంట్లు లకు పలు సూచనలు చేశారు. అనంతరం పరీక్ష కేంద్రాలలో బందోబస్తు ఏర్పాట్లు క్షుణ్ణంగా పరిశీలించారు. ఏర్పాట్ల పై ఆరా తీసి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రశ్నపత్రాల భద్రత, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 144 సెక్షన్ అమలు ఉంటుందని పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ షాపులు తెరవడానికి వీల్లేదని పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగే విధంగా ప్రటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలని పోలీసులు ఎస్పీ ఆదేశించారు.

క్రీడలతోనే గుర్తింపు లభిస్తుంది

విశాలాంధ్ర - అరసవల్లి : క్రీడాకారులు పతకాలు సాధించడం ద్వారా గొప్ప గుర్తింపు లభిస్తుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు తోనంగి వెంకన్న, 44వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ కవ్వాడి సుశీల అన్నారు. ఇటీవల రాజ స్థాన్లో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో రజత పతకం సాధించిన ఆకుల ప్రశాంత్ ఆదివారం జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రెల్లివీధి ప్రజలు, టీడీపీ నాయకులు పూలమాలలతో సత్కరించి డప్పులతో ఊరేగించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తోనంగి వెంకన్న యాదవ్, కవ్వాడి సుశీలు మాట్లాడుతూ చిన్నవయసులోనే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకం సాధించడం గొప్ప విషయమన్నారు. సిక్కోలు కీర్తిని, ఖ్యాతిని రాష్ట్ర నలుమూలలా చాటిన ప్రశాంత్ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ తల్లితండ్రులు ఆకుల శంకర్, భాగ్యలక్ష్మి, ఆకుల సత్యవతి తోపాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు, యువత, చిన్నారులు పాల్గొన్నారు.

చాపర బస్ అండ్ కార్ట్ వేలం ఖరారు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మండల పరిధిలో గల చాపర గ్రామ పంచాయతీ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బస్సు అండ్ కార్ట్ వేలం పాటను లక్ష అయిదు వేల రూపాయలకు గేదెల కృష్ణారావు తండ్రి వాసు కు ఖరారు అయినట్లు పంచాయతీ కార్యదర్శి మోహన్ తెలిపారు. సోమవారం నాడు ఇఓపిఆర్ తిరుపతిరావు పట్నాయక్ వారి ఆధ్వర్యంలో స్థానిక చాపర సచివాలయ ఆవరణలో పంచాయతీ వారు వేలం పాట నిర్వహించగా వేలం పాటలో ప్రభుత్వ మద్దతు ధరగా రూ.98వేలు నిర్ణయించగా ఇందులో 31 మంది డిపాజిట్ దారులు వేలం పాటలో పాల్గొన్నారని అందులో హెచ్చుపాట దారుగా గేదెల కృష్ణారావు తండ్రి వాసు అనే అతను రూ.1,05000లకు వేలం పాట పాడి ఆసీలు గుత్త హక్కును కైవసం చేసుకున్నారాన్నారు. ఈ వేలం పాట నిర్వహణలో ఈవోపీఆర్డి తిరుపతిరావు పట్నాయక్తో పాటు గ్రామ సర్పంచ్ బోసి రామారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పాడి అప్పారావు, పంచాయతీ కార్యదర్శి మోహన రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రయాణంలో జాగ్రత్త వహించాలి



విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రయాణికులు రైల్లో ప్రయాణించినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని రైల్వే ఆర్పిఎఫ్ ఎస్ఐ బి.అరుణ అన్నారు. శ్రీకాకుళం రోడ్డు ఆముదాల రైల్వే స్టేషన్లో రైలు కోసం వచ్చే ప్రయాణికులకు అవగాహన కల్పించారు. రైలు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్త వహించాలని పిల్లలను ప్లాట్ ఫామ్ పై ఉన్నప్పుడు జాగ్రత్త వహించాలని తెలిపారు. రైలు వచ్చేటప్పుడు పిల్లల పొరపాటున ట్రాక్ వైపు వెళ్లకుండా చూడాలని కోరారు. చాలా మంది తమ వారిని రైల్లెక్కించేందుకు వచ్చి ప్రయాణికులతో పాటు వారు కూడా రైలు ఎక్కి రైలు కదలడంతో దిగే ప్రయ త్నంలో ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. విలువైన సామగ్రి, ఆభరణాలు పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. ఏదైనా అత్యవసర సమయంలో 139 నెంబర్ కు ఫోన్ చేస్తే రైల్వే పోలీసులు ప్రయాణికులకు సహకారం అందిస్తారని తెలియజేశారు. ఆర్పిఎఫ్ పీసీలు. ఎల్ ఎన్ రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మదుముల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - సోంపేట : మండలం పాత్రఖండ పంచాయతీ సర్పంచ్ ఖగేశ్వర రావు, గ్రామ రైతులు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసును సోమవారం కలిసి పాత్రఖండ గ్రామంలో గల గోపాలపురం బట్టి, పట్టీల బట్టి మదుములు నిర్మాణం చేయుటకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖగేశ్వరరావు, ఇరిగేషన్ జెఇ సూర్యప్రకాష్, ప్రసాద్ పండా, పాత్రఖండ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - కంచిలి : మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలతో పాటు మండల పరిధిలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో సోమవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 732 మంది విద్యార్థులకు గాను సోమవారం 720 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఎంఈఓ ఎస్ శివరాం ప్రసాద్ తెలిపారు. ఎంఎస్ పల్లి ఉన్నత పాఠశాలలో 197 మంది, మోడల్ స్కూల్లో 185 మంది, కంచిలి జేఎంజే పాఠశాలలో 196 మంది, కంచిలి గురుకుల పాఠశాలలో 142 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు తెలిపారు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూర్చి నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వర్షాలతో మొక్కజొన్న రైతుకు నష్టం

విశాలాంధ్ర - జలుమూరు : గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో మొక్కజొన్న రైతుకు అపార నష్టం జరిగిందని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలుమూరు మండలంలోని శ్రీముఖలింగం, నగరికరకం, మెట్టపేట, అచ్యుతాపురం, కొమనాపల్లి, అల్లాడ, తిమడాం తదితర గ్రామాల్లో మొక్కజొన్న వేసుకున్న రైతులు పంటపాడైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి అంది వచ్చే టైంలో వర్షాలు కురవడం వలన మొక్కజొన్న తడిసి పోవటం వలన పాడైందని వాపోతున్నారు.

బాలికలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ గోవిందరావు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : మహిళల పట్ల పెరుగుతున్న నేరాలు నిరోధించే క్రమంలో వారికి అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక ఆదేశాలతో ఏర్పాటైన స్ఫూర్తి పోలీస్ కళా బృంధం పట్టణంలో వివిధ ప్రాంతాల్లో దృశ్య రూపకాలతో కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా సోమవారం కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం, పురుషోత్త పురం మున్సిపల్ హైస్కూల్, జ్ఞానభారతి, రవీంద్ర భారతి పాఠశాలలో ప్రదర్శనలు చేపట్టారు. మాదక ద్రవ్యాల వినియోగం, బాల్య వివాహాలు, ప్రేమ పేరుతో లోబర్చుకోవడం, మహిళల అక్రమ రవాణా, మంచి చెడు తాకిడులు తదితరాలను గూర్చి విద్యార్థినులకు వివ రించారు. ఎక్కడికి వెళ్ళినా ఇంట్లో వారికి, స్నేహితులకు తెలియపర్చడం, అప్రమత్తంగా ఉండటం చాలా అవసరమని వివరించారు. సాంప్రదాయబద్ధమైన విధానాలు పాటించడం, క్రమశిక్షణా యుతంగా వ్యవహరించడం చాలా ముఖ్యమని, బాలికలు పాఠశాలలకు వెళ్ళే సందర్భాల్లో తల్లిదండ్రులు కూడా తగిన పర్యవేక్షణ చేస్తుండాలని, సమాజంలో ఇతర వ్యక్తులు తమ సమీపంలో బాలికలు మహిళల పట్ల ఎవరు అసభ్యంగా ప్రవర్తించిన స్పందించాలని పట్టణ ఎస్సై గోవిందరావు ఈ సందర్భంగా అన్నారు.

జగనన్న కాలనీ ఇళ్లకు రూ.5 లక్షల మంజూరు చేయాలి

సీపీఐ నాయకులు చాపర సుందరలాల్

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీ ఇళ్ల పథకం పేరుతో లబ్ధిదారులకు సెంటు స్థలం మాత్రమే ఇచ్చి ఇచ్చిన పక్కా ఇళ్లు నిర్మించి పేదలకు అందజేస్తామని మంజూరు చేయడం జరిగిందని, అయితే కేవలం లక్షా 80వేల రూపాయలు మంజూరు చేయడం సరికాదని సీపీఐ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు చాపర సుందరలాల్ అన్నారు. ఒక్కొక్క ఇంటికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ సోమవారం టెక్కలిపట్నం సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షా 80వేల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోదని, రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల నివాస ప్రాంతాలకు ఎంతో దూరంగా ఇంటి స్థలం కేటాయించినప్పటికీ అద్దెలు కట్టలేని పేదలు సొంత ఇంటి కల నేరవేరుతుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 5 లక్షల రూపాయలతో పాటు ఇసుము, ఇసుక, సిమ్మెంట్ ప్రభుత్వమే సరఫరా చేయాలని వినతిపత్రంలో కోరారు.

సొండి కులస్తులను ఓబీసీలో చేర్చాలి

మంత్రి ధర్మానను కోరిన కుల పెద్దలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న పొండి కులస్థులను ఓబీసీ జాబితాలో చేర్చాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సామాజికవర్గ పెద్దలు మంత్రి ధర్మానను కోరారు. టెక్కలిలో ఆదివారం జరిగిన జిల్లా సమావేశం అనంతరం ఏపీ సొండికుల సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు కాశీ విశ్వనాథ చౌదరి, కార్యదర్శి మర్చంట్ నేవీ సాహుకారి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో పెద్దపాడులోని మంత్రి క్యాంప్ కార్యాల యంలో రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావును కలిసి వినతిపత్రం అందించారు. కుల వృత్తి కోల్పోయిన సొండి కులస్తులకు ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించాలని లేదా తెలంగాణాలో అమలు చేస్తున్న విధంగా సారా వేలంపాటల్లో పొండి కులస్థులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలన్నారు. పొండి కులాన్ని లింగ్విస్టిక్ మైనారిటీగా ప్రభుత్వం గుర్తించి స్థానిక సంస్థల పాలక మండలిలో నామినేటెడ్ పదవులను కేటాయించాలని కోరారు. సార్వత్రిక, స్థానిక సంస్థల ఎన్నికలలో రోస్టర్ విధానాన్ని అనుసరించి రిజర్వేషన్ సౌకర్యాన్ని అల్పసంఖ్యాకులైన శొండి కులస్తులకు కల్పించి ఎన్నికలలో పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని ధర్మానను విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. మంత్రి ధర్మానను కలిసినవారిలో సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రాజారావు, ఉపాధ్యక్షులు యు.గణపతిరావు, కోశాధికారి శ్రీనివాసరావు, సొండి కుల డైరెక్టర్ భారతి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు ఎస్.గిరిబాబు తదితరులున్నారు.

కలక్టరు గారూ.. మా మొర వినండి

మా భూములకు రక్షణ కల్పించండి

స్పందనలో ఫిర్యాదు చేసిన బాధిత దళిత మహిళ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రెవెన్యూ అధికారుల తీరుతో తీవమైన అన్యాయానికి గురి అయ్యామని, అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు అండగా నిలుస్తూ దశాబ్దాలు తరబడి సాగు చేస్తూ సంపూర్ణ హక్కు కలిగిన మాకు అన్యాయం చేయుటకు పలాస తహశీల్దార్ పూనుకున్నారని బాధిత మహిళ సల్లా ఎర్రమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన స్పందనలో ఆమె జిల్లా కలక్టరును కలిసి మొరపెట్టుకుంది. గత ఏడాది ఖరీఫ్ సీజన్లో చెరువు నుండి సాగు నీరు వినియోగించకుండా కొంత మంది అడ్డుకున్నారని, అనేక పర్యాయములు పోలీసులకు పిర్యాదు చేసినా ఎఫ్.ఐ.ఆర్.నమోదు చేసి, విచారణలో కేసు విఫలం చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. హై కోర్టులో రిట్ పిటిషన్ పెండింగ్ లో ఉండగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రహరీ కట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కంట్రగడ రెవెన్యూ గ్రామంలో సర్వే నెం.59/1లో 0.83 సెంట్లు భూమి ప్రభుత్వం సమీకరించి ఇంటి పట్టాలు లబ్ధిదారులకు అందించారని ఆమె తెలిపింది. పలాస మండల తహశీల్దార్ కంట్రగడ రెవెన్యూ గ్రామంలో ఇంటి పట్టాలు ఇచ్చి, రెంటికోట రెవెన్యూ గ్రామంలో గల మా యొక్క సాగు భూమిలో ఉన్న ఇళ్ళు నిర్మించుటకు పూనుకోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకొని సమగ్రమైన దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని ఆమె జిల్లా కలక్టరును ఆమె కోరింది. భాధితరాలతో పాటు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి పాల్గొన్నారు.

ప్రశాంతగా పది పరీక్షలు

విశాలాంధ్ర - కొత్తూరు : మండలంలో మొదటి రోజున పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి, మండలం లో మూడు పరీక్షా కేంద్రాలు ఉండగా కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 298 మంది విద్యార్దులకు గాను. 296 మంది పరీక్షలు కు హాజరైనారు,హెరాలీ క్రాస్ స్కూల్ కేంద్రంలో 234 మందికీకి గాను 202. మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు, నివగాం జెడ్పీహైస్కూల్లో 320 మందికి గాను 302 మంది విద్యార్థులు పరీక్షలో కు హాసజరైనారు అని మండల విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

మందస: రాష్ట్రంలో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సన్నద్ధమయ్యారు. దీనిలో భాగంగా మందసలో సోమవారం జరిగిన మొదటి రోజు పదో తరగతి పరీక్షలకు సంబంధించి తెలుగు, ఒడియా పాత్యాంశాల పరీక్షలకు 1034 మంది విద్యార్థులకు గాను 1028 మంది విద్యార్థులు హాజరయ్యే పరీక్షలు రాసినట్లు ఎం.ఇ.వో లక్ష్మణరావు తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన 7 పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు నడుమ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు తెలిపారు. విశాలాంధ్ర-పలాస: మండలంలో 8 కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 1469 మంది విద్యార్థి విద్యార్థునులు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ 1455 మంది హాజరయ్యారని పలాస ఎంఇవో సి.హెచ్.శ్రీనివాసరావు తెలిపారు.

వైద్య సేవల నూతన వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో ఉన్న ఆరోగ్య మిత్రాలకు, సచివాలయం ఏఎన్ఎంలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవల నూతన వివరాలు, విధానాలపై పూర్తి అవగాహన కల్పించే నిమిత్తం డా. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు రూపొందించిన డా.వైయస్సార్ ఆరోగ్యశ్రీ ట్రైనింగ్ మాన్యువల్ బుక్లెట్లను సోమవారం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ జిల్లా ఆరోగ్యశ్రీ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలో సచివాలయం ఏఎన్ఎంలకు, ఆరోగ్య మిత్రలకు ఈ బుక్లెట్లను ఆరోగ్యశ్రీ టీం లీడర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగు తుందని కలెక్టరు తెలిపారు. ఈ బుక్లెట్ ద్వారా ఏఎన్ఎం, ఆరోగ్యమిత్రాల యొక్క విధులు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు సమగ్రంగా వివరించడం జరిగిందన్నారు. ఈ బుక్లెట్ ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని, ఏఎన్ఎం డిశ్చార్జ్ ఫీడ్ బ్యాక్ సకాలంలో పూర్తి చేసి నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త పి. ప్రకాశ రావు, డియమ్అండ్ హెచ్ఓ,డా.బి.మీనాక్షి, డిసిహెచ్ఎస్.భాస్కర్ మరియు ఆరోగ్యశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెండరు నోటీసు

విషయం: ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో జనరల్ నిధుల పనులు మరియు GGMP పనులు గూర్చి టెండర్లు ఈ-ప్రొక్యూర్మెంట్ ద్వారా ఈ క్రింది విధముగా పిలువబడుచున్నవి.

1.టెండరు నోటీసు నెం. 63/2017-18/E1; తేదీ. 28.03.2023

మొత్తము పనుల సంఖ్య	-	5 (జనరల్ నిధులు)
అంచనా విలువ రూ॥	-	11.95 లక్షలు
మొత్తము పనుల సంఖ్య	-	1 (GGMP) (ఆరవ పిలుపు)
అంచనా విలువ రూ॥	-	10.00 లక్షలు
బిడ్ డౌన్లోడింగ్ ప్రారంభం	-	తే 04-04-2023 ది ఉదయం 5 గంటలకు
బిడ్ క్లోజింగ్	-	తే 10-04-2023 ది మధ్యాహ్నం 3 గంటల వరకు
బిడ్ రిసీవ్ ఆఖరు	-	తే 10-04-2023ది సాయంత్రం 4 గంటల వరకు
బిడ్ ప్రైస్ ఓపెనింగ్	-	తే 10-04-2023ది సాయంత్రం 5 గంటలకు

మిగిలిన వివరాలకు https: www.e-procurement.gov.in నందు చూడగలరు. మరియు ఫోన్ నెంబర్లు 08947-231176 మరియు సెల్ నెం. 9640574201 నందు సంప్రదించగలరు.

సంతకం
కమీషనరు,
ఇచ్ఛాపురం పురపాలక సంఘం

గౌతు శిరీషా తీరు మారకపోతే మహిళలతో బుద్ధి చెప్పిస్తాం

- మంత్రి డా.సీదిరి అప్పలరాజుపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి
- వైసీపీ నాయకులు ధ్వజం

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గం ప్రతి పక్ష నాయకురాలు గౌతు శిరీషా తన తీరు మార్చుకోకపోతే నియోజకవర్గం మహిళలతో బుద్ధి చెప్పిస్తామని జిల్లా వైసీపీ కార్యదర్శి ఉంగ సాయిక్రిష్ణ, పట్టణ వైసీపీ అధ్యక్షులు సనపల సింహాచలం, అధికార ప్రతినిధి గుజ్జు జోగారావులు హెచ్చరించారు. సోమవారం ప్రగతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక ఎదుగుతున్న రాజకీయ నాయకుడుపై అక్కాసుతో విమర్శిస్తున్నారని, విమర్శించే తీరులో విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్న ప్రతివక్ష నాయకురాలు గౌతు శిరీషా వ్యవహరిస్తున్న తీరు హేయమైందని అన్నారు. 60 సంవత్సరాలుగా పలాస ప్రాంత ప్రజలను పరిపాలించిన గౌతు కుటుంబంకు చేతకాని అభివృద్ధి నేడు ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేసి చూపించడం వారికి కంటిలో నలుసుగా మారిందని అన్నారు. ఆదివారం పలాస టీడీపీ అధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్‌పై జరిగిన దాడి భూ వ్యవహారాలకు సంబంధించిందని, ఆ సంఘటనకు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు సంబంధం లేకపోయినా ఆయనను విమర్శించడం సరికాదని అన్నారు. 1966 నుంచి ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామానికి చెందిన నర్తు శ్రీరాముల పేరున రామక్రిష్ణాపురం వద్ద భూములు ఉన్నట్లు రెవిన్యూ రికార్డుల్లో ఉన్న విషయాన్ని శిరీషా తెలియదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే శివాజీ 2014లో గెలుపొందిన తరువాత గౌతు శిరీషా భర్త యార్లగడ్డ వెంకన్నచౌదరి పలాస నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గౌతు శివాజీ ఎమ్మెల్యేగా సమయంలో రామక్రిష్ణాపురం ప్రాంతంలో గల ప్రస్తుతం వివాదంలో ఉన్న భూములను కుత్తుం లక్ష్మణ్ పేరుతో సుమారు రెండు ఎకరాల భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి అక్రమంగా డబ్బులు సంపాదించింది ఎవరని ప్రశ్నించారు. ఇచ్ఛాపురంనకు సంబంధించిన వ్యక్తులు దాడి చేస్తే మంత్రిపై బురద జల్లడం మీ రాజకీయ పరిణితి ఏమిటో ప్రజలకు తెలుస్తుందని అన్నారు. గౌతు శిరీషా ఉన్నతమైన రాజకీయాలు చేయాలే గాని పశువులా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. శిరీషా భర్త వెంకన్న చౌదరి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తుల మధ్య మాట్లాడేటప్పుడు ఆయన వద్ద ఉన్న లైసెన్సు గన్ తీసి ప్రక్కన పెట్టి మాట్లాడడం ఈ ప్రాంత ప్రజలు మర్చిపోలేదని అన్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును పదేపదే పశువుల మంత్రి అని ఎగతాలిగా సంభోదిస్తూ ఎద్దేవా చేస్తూ మరో మారు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ నాయకులు దుర్గాశంకర్ పండా, బల్ల శ్రీనివాస్, దువ్వాడ రవి, బమ్మిడి సంతోష్‌లు పాల్గొన్నారు.

తప్పుడు నివేదికలు ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- కోర్టు తీర్పులకు విరుద్ధంగా రెవెన్యూ రికార్డులు మార్పు
- ఆర్.ఓ.ఆర్.చట్టానికి తూట్లు పొడిచిన అధికారిపై చర్యలకు డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : 1971లో కొనుగోలు చేసి,తన తల్లి ద్వారా వారసత్వంగా సంక్రమించిన భూమికి సంబంధం లేని వ్యక్తికి అనుకూలంగా తప్పుడు నివేదికలు ఇస్తూ, కోర్టు తీర్పులను విరుద్ధంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బాధిత మహిళా రైతు కుటుంబం డిమాండ్ చేసింది. శ్రీకాకుళం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం నాడు మూడు రోజుల నిరసన దీక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బాధిత మహిళా రైతు భర్త కోలా నీలకంత రావు,సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు, డి.హెచ్.పి.ఎస్.జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి మాట్లాడుతూ బొమ్మాళి కాళేయమ్మ 1971లో కొనుగోలు చేసి, తన తల్లి ద్వారా వారసత్వంగా కోల లలితకు సంక్రమించిన పాత్రునివలస రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 162/4లో 0.40 భూమిని 35యేళ్ళ తర్వాత 1బి, అడంగల్ మార్చి రెవెన్యూ అధికారులు భూకుంభకోణం కు తెరలేపారని అన్నారు. కత్తిరిశెట్టి ఇందిరా భాయి భూ యజమానిరాలు ఎల్.సి.సి. నెం.9/ఎస్‌కెఎల్/75 లో ల్యాండ్ రిఫార్మ్స్ ట్రిబ్యునల్ కోర్టు శ్రీకాకుళం యందు పాత సర్వే నెంబరు 577, కొత్త సర్వే నెంబరు 162/4 లో మంగి రాజప్పడు సాగుదారునిగా రూఢీ ప్రకటన చేసిందని వివరించారు. మంగి రాజప్పడు వద్ద కొనుగోలు ఆ భూమికి కత్తిరిశెట్టి కళ్యాణ చక్రవర్తి ఎలా వారసుడు అవుతాడని రెవెన్యూ అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. కోల లలితకు రెండు కోర్టులు అనుకూలంగా తీర్పులిచ్చినా, రెవెన్యూ అధికారులు మాత్రం 2006 నుండి ఇప్పటి వరకూ భూమి లేని వ్యక్తులకు అనుకూలంగా తప్పుడు నివేదికలు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బాధితులకు అండగా నిరసన కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి.నాయకులు వంచిరెడ్డి అప్పారావు, డి.హెచ్.పి.ఎస్.నాయకులు బలగ రామారావు, ముడిదాన భాస్కర రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఉప్పాడ సూర్యనారాయణ, బడే కర్రెన్న రెడ్డి,మత్స్య కార్మిక సంఘం నాయకులు నాగుల తవుడు, గిరిజన సంఘం నాయకులు దేవుడలై వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు క్రీడాకారులకు గీటురాయి కాదు..

- క్రీడలతో మానసిక ఉల్లాసం
- మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : గెలుపోటములు క్రీడాకారులకు గీటురాయి కాదు.. సంకల్ప బలంతో దేన్నైనా సాధించవచ్చని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిజి.కృష్ణంరాజు ఆధ్వర్యంలో శ్రీకాకుళం గ్రామీణ మండలం సానివాడ గ్రామంలో అబ్దుల్ కలాం ఐడియాలజీ మిషన్ (ఎయిమ్) యూత్ క్లబ్, భారత్ స్పోర్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జూనియర్ బాల, బాలికల జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు పరస్పర సహకారంతోనే విజయాలు వరిస్తాయని క్రీడాకారులు గుర్తించాలని సూచించారు. క్రీడలతో శారీరక, మానసిక అవగాహన పెంపొందించు కోవచ్చన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్రస్థాయి జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు యూత్ క్లబ్ సమకూర్చిన ఫైబర్ రాకెట్లను మాజీ మంత్రి చేతుల మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుప్ప లక్ష్మీరమణమూర్తి, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సహాయకార్యదర్శి ఎం. మధుసూధనరావు, ఎయిమ్ ప్రతినిధులు రుప్ప శంకర్, నరసింహానాయుడు, రావాడ నవీన్స్ బెందు మోహన కృష్ణ, శిక్షకులు పి.రాజ్ కుమార్, కె.కృష్ణమోహన్, రమణ, రమేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- విజేతలు వీరే.. బాలుర విభాగంలో ఎచ్చెర్ల, నరసన్నపేట ఎంజేపీ పాఠశాల, సానివాడ ఎంపీయుపీ స్కూల్ జట్లు వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు.
బాలికల విభాగంలో సానివాడ ఎంపీయూపీ స్కూల్, ఎచ్చెర్ల, బలగ నగరపాలకోన్నత పాఠశాల జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలను కైవసం చేసుకున్నారు.

తనిఖీలతో విద్యార్థులకు ఇక్కట్లు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విద్యార్థులు శ్రమించి తీవ్ర ఉత్కంఠతో పరీక్షా కేంద్రాలకు సోమవారం చేరుకున్నారు. పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు ఎండ తీవ్రతకు బలి కాక తప్పలేదు. మొదటి రోజు కావడంతో పరీక్షా కేంద్రంలో తమ నెంబరు వారీగా కేటాయించే గదులు వెతుక్కునేందుకు ముందుగానే అక్కడికి చేరుకున్నారు. స్థానిక సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులు పరీక్షా కేంద్రం గదుల వద్దకు వెళ్ళిన తర్వాత గాని పోలీస్ తనిఖీలు ప్రారంభం కాలేదు. గదుల వద్దకు చేరుకున్న విద్యార్థులను మళ్ళీ బయటకు పంపి ఎండలోనే గంట వరకూ నిల్చోబెట్టించి తనిఖీలు చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసారు. పరీక్షల కోసం పట్టణం మండలంలో కేటాయించిన ఆరు పరీక్షా కేంద్రాల్లో 1423 మందికి గాను 1408 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసారు. సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 233 మందికి గాను ముగ్గురు, స్వర్ణ భారతిలో ఒక్కరు, సత్యసాయిలో ముగ్గురు, ఈదుపురం జెడ్పీ హైస్కూల్‌లో ఎనిమిది మంది గైర్హాజరయ్యారు.

పరీక్షా కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లు ఇలాగేనా?

విశాలాంధ్ర - పొందూరు : విద్యార్థులు తాము మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలు రాసే పరీక్షాకేంద్రాల నిర్వహణ ఏర్పాట్లు ఇట్లాగేనా చేస్తారంటూ రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం అధికార్డులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో ప్రభుత్వపాఠశాల్లో 10వ తరగతి పరీక్షాకేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేస్తారు. ఈ సమయంలో ఏర్పాట్లను చూసి తీవ్ర అసహనం వ్యకంత చేస్తారు. పరీక్షలు నిర్వహిం చే తరగతి గదులలో ఫ్యానులు లేకపోవడం, మంచినీటి సదుపాయం సక్రమంగా లేక పోవడంపై పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో పైడి రామరాజుపై ఆగ్రహం వ్యక్తం చేస్తారు.ఫ్యాన్లు లేకపోతే ఉక్కపోతల్లో పిల్లలు ఎలా వ్రాయగలని మీపిల్లల యితే పరీక్షలు ఇక్కడ పోవడంతప్పదని పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో పైడి రామరాజుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రాథమిక చికిత్సకు అవసరమయ్యే కనీస మందులు బీపీ మిషన్ అందుబాటులో ఉంచకపోవడంపై వైద్యసిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంభందిత వైద్యులపై కమిష న్ ద్వారా ప్రభుత్వానికి పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఏర్పాట్లతీరుపై జిల్లా విద్యాశాకాదికారితో ఫోనులో మాట్లాడారు. తక్షణమే పరీక్షలు జరుగుతున్న గదులతో పాటు అన్ని గదులలో ఫ్యానులు ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించాలని అప్పటికప్పుడే కమిషన్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తారు. ఆదేశాల దిక్కరి స్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈయనతో పాట్లు ఎంత వో రామరాజు, జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షురాలు యు. శ్రీలత, సభ్యులు ఏం గిన్నెప్పాదు. దీసీపీవో వెంకటరము సీఆర్పీఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ పి. శేఖర్, కె.శ్రీనివాస్, ఎం.వాసుదేవకుమార్ పాల్గొన్నారు.

కేజీబీవి సందర్శన : రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ సీతారాం లోలుగు సోమవారం కేజీబీవిని సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థులకు కల్పిస్తున్న సదుపా యాలను పరిశీలించారు. మెనూ. ఇతర వివరాలను కెజిబివి ప్రిన్సిపా ల్ సౌమ్యను అడిగి తెలుసుకున్నారు. తరువాత మండలకేంద్రంలో మూడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలతో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడి కె.అనంతలక్ష్మి సీడీపీవో పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నర్తుపై నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేయాలి

- హత్యా రాజకీయాలు చేయడం సరికాదు - రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా

విశాలాంధ్ర - పలాస : పలాస మండల టీడీపీ అధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్‌పై హత్యయత్నంనకు ప్రయత్నించి గాయపర్చిన వైసీపీ నాయకులు నర్తు ప్రేమ్ కుమార్‌పై నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, లేని పక్షంలో టీడీపీ వర్గానిపై దాడి చేసిన వారిపై ప్రతిదాడులకు దిగుతామని, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా హెచ్చరించారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న చిక్కోలు జిల్లాలో హత్యా రాజకీయాలు చేయడం సరికాదని, దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పలాసలో భూ కబ్జాలపై మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసి ఆయన వెనుక ఉన్న నలుగురు అక్రమాలకు పాల్పడితే నేను కూడా తప్పు చేసినట్లేనని, విలేకరుల ముందు ఒప్పుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రిని అనుసరిస్తున్న అల్లు వెంకట రమణ, మొదలవలస మన్మథ, హనుమంతు రామ్మోహనదొర, చింతాడ గణపతిలు భూ దందాలు చేయడం, కబ్జాలు చేయడంలో సిద్ధహస్తులని అన్నారు. పలాసలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం సరికాదని, పోలీసులు వ్యవస్థ తీరును మార్చుకోవాలని అన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా పలాస కాశీబుగ్గ కె.టి రోడ్డు విస్తీరణ పనులు చేయలేని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆఫ్‌షోర్ పనులు పూర్తి చేస్తామని పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒంటరి మహిళలుగా నియోజకవర్గంలో తిరుగుతానని, దమ్ముంటే తనపై దాడి చేయాలని సవాల్ విసిరారు. లక్ష్మణ్‌పై జరిగిన దాడి హేమైన చర్య అని, కర్రలతో కొట్టిన వారిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలాస కాశీబుగ్గ నేడు దోపిడికి, కబ్జాలకు, అరాచకాలకు అడ్డాగా మార్చేసారని, ప్రజల ఆస్తులను కాపాడాల్సిన మంత్రి బాధ్యతారాహిత్యంగా వ్యవహరి స్తున్నారని దుయ్యబట్టారు. ప్రతి గ్రామం రావణా కాష్టంలా మార్చారని, రౌడీలను మంత్రి పెంచి పోషిస్తున్నారని అన్నారు. మంత్రి అప్పలరాజు పతనం ప్రారంభమైందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ దెబ్బ చూపించామని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చూపిస్తామని, 2024లో అసెంబ్లీ డాక్టర్ అప్పలరాజు అడ్రాస్ అనుమరుగవుతుందని అన్నారు. తాను చేసిన ఫిర్యాదుపై పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, విఠల్, లొడగల కామేష్‌యాదవ్, గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజు పాల్గొన్నారు.

టెండర్లు ఆహ్వానం

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు మరియు విధులు నిర్వహిస్తున్న వైద్యులకు డైట్ సరఫరా చేసేందుకు రెండేళ్ల కాల పరిమితతో సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి భాస్కర రావు తెలియజేసినట్లు ఆసుపత్రి సుపరిటెండెంట్ డాక్టర్ చిన్నంనాయుడు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 10వ తేదీలోగా జిల్లా ఆసు పత్రుల సమన్వయ అధికారి శ్రీకాకుళం కార్యాల యంలో సీల్డ్ టెండరు ధరఖాస్తులను అందజేయాలని తెలిపారు. మరెన్ని వివరాలకు జిల్లా అధికారిక వెబ్ సైట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

బూత్ కమిటీ సభ్యులతో సమావేశం

విశాలాంధ్ర - సోంపేట : ఇచ్ఛాపురం నియోజక వర్గం భారతీయ జనతాపార్టీ స్వశక్తి కరణం శక్తికేంద్రాలు, మండల కమిటీలు, బూత్ కమిటీ మెంబర్స్‌తో సోమవారం సోంపేట శైలజ కళ్యాణ మండపంలో జరిగింది. భారతీయ జనతా పార్టీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణు గోపాల్, రెడ్డి నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాహుల్‌పై వేటు దారుణం

విశాలాంధ్ర - జలుమూరు : రాజ్యాంగ పరమైనటు వంటి పాలనలో రాజ్యాంగపరంగా మాట్లాడితే నేర స్తులుగా ధ్రువీకరించడం ఎంత వరకు సమంజసమని ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు జలుమూరు మండలం లింగాలవలస పంచాయతీ హరి కృష్ణ మ్మపేటకు చెందిన మామిడి సత్యనారాయణ అన్నారు. సూరత్ జిల్లా కోర్టులో నాలుగు సంవత్సరాల క్రితం మోడీ ఇంటి పేరు గల ఆ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి వేసిన పిటిషన్ కనీసం విచారం లేకుండా, ఇటీవల జరిగిన పార్లమెంట్లో రాహుల్ గాంధీ లేవనెత్తిన లైఫ్ ఇన్సూరెన్స్ సంబంధించి రెండువేల కోట్లు అంబానీ అకౌంట్లోకి ఎందుకు వెళ్ళిందని ప్రశ్నించినందుకు ఇటువంటి అనర్హత ఓటువేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. రాజ్యాంగంలో భారత దేశ చరిత్రలో ఇటువంటివి ఎప్పుడూ. జరగలేదని, ప్రతి ఒక్కరు దీనిపై ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని మామిడి సత్యనారాయణ అన్నారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన ఆర్‌ఎంపీ డాక్టర్ ప్రసాద్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం లక్కి వలస గ్రామా నికి చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్ మహేష్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అచ్చెన్నాయుడు తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరంగం ఎర్రయ్య, పిట్ట రాజులు, తదితరులు ఉన్నారు.

హెచ్‌ఐవి రోగులను ఆదుకోండి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలోని హెచ్‌ఐవి రోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం ద్వారా జిల్లా కలెక్టర్‌ను జిల్లా నెట్వర్క్ పాజిటివ్ పీపుల్ సొసైటీ ప్రెసిడెంట్ నేతల లక్ష్మణరావు కోరారు. నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో జిల్లాలో హెచ్‌ఐవి రోగులు పడుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ దృష్టికి తీసుకువచ్చారు. హెచ్‌ఐవి రోగులకు శస్త్రచికిత్సలు జరుగక, నిత్యం ఎన్నో ఇబ్బందులకు లోనవుతున్నారని, హెచ్‌ఐవి వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఏఏవై కార్డులు మంజూరు చేయాలని వినతి పత్రం ద్వారా కోరారు. పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా జీవనజ్యోతి కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరగా, వినతి పత్రంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని లక్ష్మణరావు తెలియజేశారు.

హత్యయత్నం సూత్రదారులపై కేసు నమోదు చేయాలి

టీడీజీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర - పలాస : పలాస మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్‌పై జరిగిన హత్యాయత్నంలో పాత్రదారులతో పాటు సూత్ర దారులైన రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై తక్షణమే కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్.పి రాధికకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పలాస టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూన మాట్లాడుతూ బాబాయిను చంపిన అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి హత్య రాజకీయాలను చూసి ప్రశాంతంగా ఉన్న శ్రీకాకుళం జిల్లాలో ఎటువంటి రాజకీయ అనుభవం లేని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సూత్రదారుడుగా ఉంటూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం సరికాదని అన్నారు. కాశీబుగ్గ డి.ఎస్.పి శివరామరెడ్డి తన తీరును మార్చుకోవాలని, పేరులో రెడ్డి ఉన్నంత మాత్రాన టీడీపీ పార్టీకి రెడ్డివి కాదని, రానున్న రోజుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతుందని డిఎస్‌పికి హెచ్చరించారు. అనంతరం పలాసలో చికిత్స పొందుతున్న కుత్తుం లక్ష్మణ్‌ను పరామర్శించారు. ఈయన వెంటన టీడీపీ నాయకులు రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా, వజ్జ బాబూరావు, లొడగల కామేష్, గురిటి సూర్యనారాయణ, విఠల్, బడ్డ నాగరాజు, గాలి క్రిష్ణారావులు ఉన్నారు.

రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు పరామర్శ : పలాస తెలుగుదేశం మండలాధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్‌పై దాడి జరిగిన సమాచారం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం పలాస చేరుకొని లక్ష్మణ్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా దాడి జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గౌతు శిరీషా, వజ్జ బాబూరావు, విఠల్, లొడగల కామేష్, గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజులు ఉన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : రంజాన్ పండుగ సంద ర్భంగా ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలని టీడీపీ యువ నాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని టౌన్ హాల్ రోడ్డులో ఉన్న శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో సోమవారం ముస్లీం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందు అందించారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ భగవంతుణ్ణి ఎన్ని రూపాల్లో పూజించిన మనం నిజాయితీగా ప్రార్థన చేస్తే క్రమశిక్షణ అలవర్చుకుంటే ఆ దేవుడు కూడా మన పట్ల కరుణ చూపుతాడని తెలిపారు. ఆ అల్లా దయతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లీం సోదరులకు రంజాన్ తోఫాతో, అనేక మైనార్టీ సంక్షేమ పథకాలు అమలు చేశారని, నేడు సీఎం జగన్ రెడ్డి పాలనలో ముస్లీం, మైనార్టీ వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో ముస్లీంలకు సముచిత స్థానం ఇచ్చారని, ఇఫ్తార్ విందును అధికారికంగా ప్రకటించారని అన్నారు. ఈ అరాచక ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, మరలా చంద్రబాబును గెలిపించుకునేందుకు ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ఎదురుచూస్తున్నారని చెప్పారు. అల్లా దయతో 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, అన్ని మసీదులకు చెందిన ఇమామ్ లు, కమిటీ సభ్యులు, గార, శ్రీకాకుళం రూరల్, శ్రీకాకుళం నగరానికి చెందిన టీడీపీ క్యాడర్ అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే మంచి లక్షణాలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - ఆముదాలవలస : విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో పాల్గొని భావిభారత పౌరులుగా రూపుదిద్దుకోవాలని వక్తలు కొనియాడారు. ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులు చేసిన సేవకు గ్రామస్తులు సోమవారం అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆముదాలవలస జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ జలుమూరు రవిబాబు చిట్టి వలస గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి గుజ్జల లక్ష్మణరావు, శివాని ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ సనపల నర్సింగరావు, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సందీప్, మరియు రోటరీ 3020 డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ జె. వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలతో మమేకమై చేసినటువంటి పోలీస్ పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. విద్యార్థి దశ నుండి సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని భావి భారత దేశ పౌరులుగా రూపు దిద్దుకోవాలని తెలియజేశారు.ప్రత్యేక సేవ శిబిరం ముగింపు కార్యక్రమంలో వాలంటీర్లు తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక భరోసా జగనన్నతోనే సాధ్యం

జెడ్‌పి ఛైర్‌పర్సన్ పిరియ విజయసాయిరాజ్

విశాలాంధ్ర - కవిటి : తమ కాళ్లపై తాము నిలబడి ఇల్లాలుకు అండగా ఉండే విధంగా రాష్ట్రంలో పథకాలు అమలు జరుగుతున్నాయని మహిళలకు గౌరవంతో కూడిన ఆర్థిక భరోసా కల్పించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని జెడ్ పి చైర్ పర్సన్ పిరియ విజయ సాయిరాజ్ అన్నారు. సోమవారం కవిటి మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్ మైదానంలో మండల అధ్యక్షురాలు కడియాల పద్మా ప్రకాష్ అధ్యక్షతన వై.యస్. ఆర్ ఆసరా పథకం 3వవిడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ విజయమ్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పథకాల అమలును చేస్తున్నామని,ఇంటి గౌరవాన్ని పెంచే ఇంటికి ఆర్థిక క్రమశిక్షణ ఇచ్చే ఇల్లాలికి అండగా ఉండేందుకు పలు పథకాలు అమలు చేస్తున్నామని గతంలో పాదయాత్రలో డ్వాక్రా సంఘాల రుణాలు చెల్లించేందుకు జగన్మోహన్ రెడ్డి విపక్ష నేత హెూదాలో మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మూడు విడతలు చెల్లించామని ఇంకా ఒక్క విడత మాత్రమే చెల్లించాల్సి ఉందని అది కుడా 2024 చెల్లల్లించి తీరుతామని,ఇవాళ ఇన్ని పథకాలు సమర్థ రీతిలో,మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమలు అవుతున్నాయంటే అందుకు కారణం మీరు 2019 లో ఓటు వేసి అధికారం ఇవ్వడం వల్లనే సీఎం జగన్ చేయగల్గుతున్నారని ఆమె స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క అర్హుడికీ పథకాలు అందించేలా చేయడమే జగనన్న ధ్యేయం అని అన్నారు. లబ్ధిదారుల కళ్ళలో సంతోషం,కడుపు నింపి ఆనందంతో సమాజంలో సంతోషంగా జీవించాలి ఇదే తమ పార్టీ సిద్ధాంతం, ముఖ్యమంత్రి జగన్ అంతిమ లక్ష్యం అని అన్నారు.గతంలో కన్నా ఇప్పుడు పాలన మీ చెంతకే తీసుకువచ్చే విధంగా గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి,అందుకు తగ్గ సిబ్బందిని నియమించాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి విద్యాసాగర్, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ దేవరాజ్, మండల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, ఏఎంసి చైర్మన్ యన్ బాబురావు, ఏఎంసి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, సర్పంచ్ పూడి లక్ష్మన్ రావు, మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ కె.మోహన్‌రావు, ఏపిఎం గోవింద్, శ్రీనిధి మేనేజర్ రాము, మండల సమైక్య అధ్యక్షురాలు కమలమ్మ, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, మానెక శంకర్ ప్రాధాన్, ఎంపీటీసీ ప్రతినిది దుద్ది ధర్మరావు, రైతు సంఘ అధ్యక్షులు దువ్వ కృష్ణ రావు, జల్లు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించిన ఎస్పీ



విశాలాంధ్ర - పాతపట్నం : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. పాతపట్నం పోలీస్‌స్టేషన్లో సీసీ కెమెరాల కంట్రోల్ రూంను సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ. పాతపట్నంలో లెటెస్ట్ టెక్నాలజీతో ఏడు చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో తొలి సారిగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పాతపట్నం పట్టణంలో ప్రధాన కూడలిలో బస్ స్టాండ్, అంతరాబ కూడలి, ఆల్‌అంధ్రరోడ్డు, రాష్ట్ర సరిహద్దు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద. నీలమణి దుర్గ ఆలయంతో పాటు మరికొన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో తొలిసారిగా పాతపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ సమయంలో ప్రమాదం జరిగాన, చోరీలు చోటుచేసుకున్నా అనంతరం సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా కేసులను ఛేదించడం. సులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ ఎస్పి. టిపి.విఠలేశ్వరరావ్. కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామిరెడ్డి, ఎస్బి సిఐ పి. శ్రీనివాసరావు పాతపట్నం సీఐ ఎం వినోద్ బాబు ఎస్ఐ ఎన్ కామేశ్వరరావు, కొత్తూరు సీఐ ఎస్ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర - జలుమూరు : మండలంలో గల ఐదు పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పది పరీక్షలు జరిగాయి. ఈ పరీలకు 725 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉంది. అయితే ఇందులో 723 మంది హాజరైనట్లు, ఇద్దరు గైర్హాజరు అయినట్లు మండల ఎంఈవో బి.మాధవరావు తెలిపారు.